# రాజీవ్ యువవికాసానికి దరఖాస్తుల వెల్లువ

**కొండపాక, మే 24, ప్రభాతవార్త**

రాష్ట్రప్రభుత్వం నిరుద్యోగయువతకు వివిధరకాల యూనిట్లను ఏర్పాటుచేసుకొని స్వయం ఉపాధి అవకాశాలు పొందడానికి రాజీవ్ యువవికాసం పేరుతో ఓపథకాన్ని తీసుకొచ్చి యువతకు రుణసహాయం అందిస్తామని, దానికిగాను ఆన్‌లైన్‌లో అర్హులైనవారు దరఖాస్తులుచేసుకోవాలని సూచించింది. ఇందులో భాగంగా కొండపాకమండలంలో మొత్తం 1909దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తెలిపారు. బిసిలనుండి 1237, ఈబిసిలనుండి 64, ఎస్సీలనుండి 505, ఎస్టీలనుండి 20, మైనార్టీల నుండి 80 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా కుకునూరుపల్లి మండలంలో రాజీవ్ యువ వికాసం కోసం మొత్తం 752 దరఖాస్తులు వచ్చాయని ఎంపిడిఓ రాంప్రసాద్ తెలిపారు. ఎస్సీలనుండి 219, ఎస్టీలనుండి 9, బిసిలనుండి 478, మైనార్టీనుండి 37, ఈబిసిలనుండి 8, క్రిస్టియన్ మైనార్టీల నుండి ఒక్కటే దరఖాస్తు వచ్చినట్లు అయన వివరించారు. ఆర్థిక సహాయం కావాలనుకున్న దరఖాస్తు దారులు ఎంపిడిఓ కార్యాలయంలో సంప్రదించాలని ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తెలిపారు.



మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

# జక్కపల్లి మోడల్ స్కూల్‌కు 11మంది విద్యార్థులు ఎంపిక

**నర్సాపూర్ రూరల్, మే 24, ప్రభాతవార్త:**

నర్సాపూర్ మండలంలోని జక్కపల్లి మోడల్ స్కూల్‌కు ఎంపియుపిఎస్ చిప్పల్‌తుర్తి పాఠశాలనుండి 2025-26 విద్యాసంవత్సరానికిగాను 11మంది విద్యార్థులు ఎంపికైనట్లు మండలవిద్యాధికారి డి.తార సింగ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.రవికుమార్ శనివారం తెలిపారు. మోడల్ స్కూల్‌కు ఎంపికైన 11మంది విద్యార్థులలో వడ్ల ప్రణవి అనే విద్యార్థిని రాష్ట్రంలో 19వ ర్యాంకు జిల్లాలో మొదటి ర్యాంకు సాధించినందుకు విద్యాధికారి తారసింగ్ హర్షం వ్యక్తంచేశారు. ఎంపికైన11మంది విద్యార్థులలో 10వ ర్యాంకులోపు ముగ్గురువిద్యార్థులు వడ్ల ప్రణవి 1ర్యాంకు, పార్వతి, శ్రీనిధి 4వర్యాంకు, దప్పు వర్ధిని 8వర్యాంకు సాధించడంవెనుక పాఠశాల ప్రధానోపాధ్యాయులు హెచ్.రవికుమార్ ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. గత 4,5 సంవత్సరాలనుండి మాగ్రామ పాఠశాలనుండి 10నుండి 15మంది విద్యార్థులు మోడల్‌స్కూల్ జక్కపల్లికి ఎంపికకావడం జరుగుతుందని, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్థులు ఉపాధ్యాయుల పనితీరుపై సంతోషం వ్యక్తంచేశారు.

## తహసీల్దార్ అబ్దుల్ నజీమ్‌ఖాన్ సరెండర్

**సిర్గాపూర్, మే 24, ప్రభాతవార్త:**

మండల తహసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ నజీమ్‌ఖాన్ విధి నిర్వాహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలపై ఆర్‌డిఓ చేపట్టిన విచారణతో తహసీల్దార్‌ను కలెక్టర్‌కు సరెండర్ చేశారు. అబ్దుల్ నజీమ్‌ఖాన్‌ను కలెక్టర్‌కు సరెండర్ చేయడంతో రిజిస్ట్రేషన్‌కు అంతరాయం కలగకుండా కంగ్గి డిప్యూటీ తహసీల్దార్ షేక్ అబ్దుల్‌కు సిర్గాపూర్ మండలానికి అదనపు బాధ్యతలు అప్పగించారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు

**-నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి**

**నారాయణఖేడ్, మే 24, ప్రభాతవార్త:**

అర్హులందరికీ ఇందిరమ్మ గృహాలు అందిస్తామని ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు. నారాయణ ఖేడ్ మున్సిపల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఈరోజు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రక్రియ, యువవికాస్ పథకంలోని లబ్దిదారులను త్వరగా ఎంపికచేయాలని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని అన్నిమండలాల ఎంపిడివో అధికారులతో సమీక్షాసమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ అర్హులైన బహు నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ఎంపికప్రక్రియను తొందరగా పూర్తిచేసి ప్రొసీడింగ్‌పత్రాలను అందివ్వాలని అలాగే తెలంగాణ రాష్ట్రప్రభుత్వం నిరుపేద నిరుద్యోగ యువకుల కోసం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువచ్చిన రాజీవ్ యువవికాస్ పథకం ఎంపిక ప్రక్రియను పూర్తిచేసి లబ్దిదారులకు పథకాలను అందివ్వాలని ఎమ్మెల్యే అధికారులకుసూచించడం జరిగింది. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి, నాగల్‌గిద్ద మండల ఎంపిడివో మహేష్‌కులకర్ణి, మనూర్ మండలఇంచార్జీ ఎంపిడివో హైమద్ హుస్సేన్, కల్హేర్ ఎంపిడివో రమేష్‌బాబు, సిర్గాపూర్ ఎంపిడివో మల్సూర్‌నాయక్, కంగ్టి ఎంపిడివో సత్యయ్య, నిజాంపేట్ మండల ఎంపిడివో సంగ్రామ్, శంకరంపేట్ మండల సూపరింటెండెంట్, తదితర అధికారులు పాల్గొన్నారు.

## దోషులకు శిక్ష పడేలా చూడాలి

**-జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్**




అధికారులకు సూచనలు చేస్తున్న ఎస్‌పి పరితోష్ పంకజ్

**సంగారెడ్డి టౌన్, మే 24, ప్రభాతవార్త:**

దోషులకు శిక్ష పడేలా చేస్తే మరోమారు వారితోపాటు అది తెలిసిన వారు తప్పులు చేసేందుకు జంకుతారని, ఫలితంగా కేసుల నమోదు తగ్గుతుందని జిల్లా ఎస్‌పి పరితోష్ పంకజ్ అన్నారు. శనివారం సంగారెడ్డి పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్స్, కోర్టు డ్యూటీ అధికారులతో ఎస్‌పి కో-ఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్‌పి పరితోష్ పంకజ్ మాట్లాడుతూ కేసులన్నింటిలో దోషులకు శిక్ష పడేలా చూడాలని సూచించారు. కేసులలో దోషులు తప్పించుకోరాదన్నారు. ప్రతి కేసులో నాణ్యమైన ఇన్వెస్టిగేషన్ త్వరితగతిన పూర్తిచేసి, నిర్ణీత సమయంలో కేసు ఫైల్ కోర్టుకు పంపేలా చూడాలని డిఎస్‌పిలకు సూచించారు. కోర్టు డ్యూటీ అధికారులు చార్జ్‌షీట్ దాఖలు మొదలుకుని, కేసులో తీర్పు వెలువడేవరకు ఫిర్యాది బాధితులకు అండగా ఉంటూ నిందితులు సాక్షులను ఇబ్బందులకు గురిచేయకుండా చూడాలన్నారు. దోషులకు శిక్షలు పడితేనే పోలీసులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందన్నారు. కోర్టు డ్యూటీ పోలీసు అధికారులు వారానికి ఒకమారు సంబంధిత ఎస్‌హెచ్‌ఓలతో కో-ఆర్డినేషన్ సమావేశం జరుపుకోవాలని సూచించారు. విధి నిర్వాహణ పట్ల ఎలాంటి సమస్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యం.సత్యనారాయణ మాట్లాడుతూ ఆయా కేసులలో సైంటిఫిక్, ఎలక్ట్రానిక్ సాక్ష్యాధారాలు కీలకమని, సాక్షాలు ఉంటే దోషులు తప్పించుకునే అవకాశాలు ఉండవన్నారు. కార్యక్రమంలో డిటిసి అదనపు శ్రీనివాస్‌రావు, సంగారెడ్డి, పటాన్‌చెరు, నారాయణఖేడ్ డిఎస్‌పిలు సత్తయ్య, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌లు యం.సత్యనారాయణ, రాజేశ్వర్, సూర్‌రెడ్డి, విజయ్‌శంకర్‌రెడ్డి, స్వాతి, లతీఫ్ ఉర్ రహమాన్, రజితరాథోడ్, స్వాతిగౌడ్, సుభాష్, డిసిఆర్బీ ఇన్స్‌పెక్టర్ రమేష్, కోర్టు లైజనింగ్ అధికారి సత్యనారాయణ, కోర్టు డ్యూటీ అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి శిక్షణలు ఎంతో అవసరం

**-ఎంఈవో యాదరెడ్డి**




సమావేశంలో మాట్లాడుతున్న ఎఈవో యాదవరెడ్డి

**చిన్నకోడూరు, మే 24, ప్రభాతవార్త:**

ప్రభుత్వపాఠశాలల బలోపేతానికి శిక్షణలు ఎంతో అవసరమని, నేర్చుకున్న అంశాలను పాఠశాలలో అమలుచేసి ప్రభుత్వ పాఠశాలలను ఆదర్శంగా నిలుపాలని ఎంఈవో యాదవరెడ్డి అన్నారు. మండలపరిధిలోని పెద్దకోడూరు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో ఎల్‌ఎఫ్‌ఎల్, ఎస్జిటి ఉపాధ్యాయులకు 5రోజులపాటు నిర్వహించిన శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పాఠశాలల్లోని వివిధవిషయాల్లో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేకశ్రద్ధ తీసుకొని బోధన చేసి పరిణతులుగా తీర్చిదిద్దాలన్నారు. ఆర్పీలతోపాటు ఉపాధ్యాయులు అన్నివిషయాలపై చర్చించి కొత్త కొత్త మెలుకువలు జోడించి పాఠశాలలో బోధనలు చేపట్టి ఆదర్శంగా నిలవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలసంఖ్యను పెంచడానికి కృషిచేయాలన్నారు. ప్రాథమిక స్థాయిలో బోధనచేసే ఉపాధ్యాయులు చాలా అదృష్టవంతులన్నారు. ప్రాథమికస్థాయి బలోపతమైతేనే ప్రభుత్వ విద్యావ్యవస్థ ప్రగతిపథంలో ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్పీలు శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్, విద్యాసాగర్, ప్రవీణ్, మల్లారెడ్డి, సతీష్, మల్లయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ కార్యాలయంలో భూరికార్డుల పరిశీలన..

**-తహసీల్దార్ అశోక్**



భూరికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ అశోక్

**కొండాపూర్, మే 24, ప్రభాతవార్త:**

కొండాపూర్ మండలం పైలెట్ ప్రాజెక్టుగా గుర్తింపు పొందినందున భూభారతి కార్యక్రమంలో గ్రామాల్లో వచ్చిన దరఖాస్తులను ప్రత్యేక రెవెన్యూ అధికారులు శనివారం తహసీల్దార్ కార్యాలయంలో భూరికార్డులను పరిశీలిస్తున్నట్లు తహసీల్దార్ బి.అశోక్ తెలిపారు. రైతులు భూభారతిలో ఇచ్చిన దరఖాస్తులు డిప్యూటీ తహసీల్దార్‌లు, గిర్ధవర్లు, సర్వేయర్‌లు కలిసి రైతులకు భూ సమస్యలు పరిష్కారం చేయడానికి రైతుపొలం వద్దకువెళ్లి సర్వేచేసిన భూరికార్డులను అధికారులకు అందజేస్తున్నట్లు తహసీల్దార్ అశోక్ అన్నారు. రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగి ఇబ్బందిపడుతున్న భూభారతిలోదరఖాస్తుచేసుకున్న రైతులసమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ ప్రత్యేక బృందం తమ తమ గ్రామాలకు వచ్చి సర్వేలు చేయడం జరుగుతుందని అన్నారు.

# ధాన్యం తడిసినా కొనుగోలు చేస్తాం..

**-జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



అంబాజీపేటలో వరిని కొనుగోలుచేస్తున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

**చిన్నశంకరంపేట, మే 24, ప్రభాతవార్త:**

అకాల వర్షానికి తడిసిన ధాన్యానికి మద్దతు ధర కల్పిస్తూ చివరికించే వరకు కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. శనివారం మండలపరిధి అంబాజీపేటలోని ధాన్యంకొనుగోలు కేంద్రంలో తడిసినధాన్యాన్ని ఆయన పరిశీలించారు. ధాన్యం తేమశాతాన్ని స్వయంగా పరిశీలించి రైతులకు కొనుగోలుకేంద్రాల నిర్వాహకులకు పలుసూచనలుచేశారు. ఇప్పటివరకు ఎన్నిక్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలుచేశారు? ఇంకా ఎన్నిక్వింటాళ్ల ధాన్యంరానుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతులను ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగితెలుసుకున్నారు. రైతులకు మనోధైర్యం, భరోసా కల్పించేందుకే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించానని తెలిపారు. అకాలవర్షాల వల్ల తడిసినధాన్యాన్ని మద్దతుధరతో కొనుగోలుచేస్తామని రైతులకు ఇబ్బంది కలగకుండా చూస్తామన్నారు. ఇబ్బందులు ఎన్ని ఎదురైనా ప్రభుత్వపరంగా తాము భరిస్తామని, రైతులకు మాత్రం కష్టంరాకుండా చూస్తామని స్పష్టంచేశారు. వర్షాల కారణంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తెరవకుండా తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత తహసీల్దార్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 2లక్షల60వేల మెట్రిక్ టన్నుల వరి కొనుగోలు చేయడం జరిగిందని గతసంవత్సరం ఇదేరోజు వరకు 2.30 లక్షల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. గత సంవత్సరంతో పోలిస్తే 28,000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అధికంగా కొనుగోలుచేయడం జరిగిందన్నారు. అధికవర్షాలను దృష్టిలో పెట్టుకొని గడిచిన వారంరోజుల్లో కొనుగోలుకేంద్రాల ద్వారా ధాన్యాన్ని తరలించడానికి వందల లారీలను సమకూర్చుకొని సిద్ధిపేట నుంచి మరో 50లారీలను సిద్ధంచేసుకుని మొత్తం 730లారీల ద్వారా కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తరలించడానికి అందుబాటులో ఉన్నాయని వివరించారు. నియోజకవర్గంలో ఇప్పటికే దాదాపుగా 120 కేంద్రాలలో ధాన్యంకొనుగోలు పూర్తయిందని నెలాఖరు వరకు మిగిలిన కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణను త్వరితగతిన పూర్తిచేసి రైస్ మిల్లులకు తరలించాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీల కొరత రాకుండా అన్ని చర్యలు తీసుకోవాలని కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఆదేశించారు. వర్షాలను దృష్టిలోపెట్టుకొని సిద్ధిపేట జిల్లాకు 30వేల మెట్రిక్ టన్నుల ధాన్నాన్ని తరలించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ మన్నన్, కొనుగోలుకేంద్రం నిర్వాహకులు పాల్గొన్నారు.

# గ్రామపాలన అధికారుల పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

**-సిద్ధిపేట జిల్లా కలెక్టర్ మనుచౌదరి**



పరీక్షాకేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మనుచౌదరి

**సిద్ధిపేట, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

సిద్ధిపేట జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాలేజీలో ఈనెల 25న నిర్వహించే గ్రామపాలన అధికారుల పరీక్షాకేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి శనివారం పరిశీలించారు. ఈసందర్భంగా పరీక్షనిర్వహించే గదులను పరిశీలించి అన్ని సౌకర్యాలు ఏర్పాటుచేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జగరకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షరాసే అభ్యర్థులు ఉదయం 9.30కు పరీక్ష హాల్లోకి అనుమతించి పరీక్ష పూర్తి అయ్యేవరకు 1.30వరకు బయటకు పంపరాదని సూచించారు. పరీక్షకు 142మంది అభ్యర్థులు హాజరవుతారని ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30వరకు పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. పరీక్షరాసే అభ్యర్థులు వెంట హాల్‌టికెట్‌తోపాటు 2పాస్‌పోర్టుసైజ్ ఫోటోలతోపాటు బ్లాక్ లేదా బ్లూ బాల్‌పాయింట్ పెన్ను, గుర్తింపుకార్డునుమాత్రం తీసుకొని పరీక్షాకేంద్రానికి చేరుకోవాలన్నారు.

ఆయనవెంట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సునీత, డిఆర్‌డిఎ పిడి జయదేవ్ అర్యా, కలెక్టరేట్ ఎవో అబ్దుల్ రెహమాన్, తహసీల్దార్ సలీమియా, అసోసియేట్ ప్రొఫెసర్ అయోధ్య రెడ్డి తదితరులు ఉన్నారు.

**లైసెన్స్ సర్వేయర్స్ శిక్షణకోసం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాట్లుచేయాలి..**

లైసెన్స్ సర్వేయర్స్ శిక్షణ కోసం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాట్లుచేయాలని జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశించారు. శనివారం జిల్లా అదనపుకలెక్టర్ అబ్దుల్ హమీద్‌తో కలిసి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో సెమినార్‌హాల్‌ను లైసెన్స్, సర్వేయర్స్ శిక్షణకోసంపరిశీలించారు. జిల్లాలో లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకోసం 352మంది దరఖాస్తు చేసుకోగా కమిషనర్ సర్వేల్యాండ్స్ రికార్డు హైదరాబాద్ ద్వారా మొదటి విడతలో శిక్షణ ఇచ్చేందుకు 176మందిని ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈనెల 26నుంచి జూలై 26వరకు మొత్తం 50 పనిదినాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణసమయంలో 176మందిని రెండు గ్రూపులుగా విభజించి ఒక్కొక్క గ్రూపుకు 2రోజులు సెమినార్‌హాల్ థియరీక్లాసులు 2రోజుల చొప్పున ఫీల్డ్‌లో ప్రాక్టికల్స్ చేయించడం జరుగుతుందన్నారు. దరఖాస్తుచేసుకున్న 352మందిలో మొదటివిడతలో ఎంపికకానివారికి ఆగస్టు నెలలో 2వ విడతలో శిక్షణకోసం అవకాశం ఉంటుందని తెలిపారు. అభ్యర్థులు పుట్టినతేదీ, కులధృవీకరణ, విద్యార్హతల ధృవీకరణ సర్టిఫికెట్లు ఒరిజినల్, జిరాక్స్ కాపీలతో మొదటిరోజు శిక్షణకు హాజరు కావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

# సమస్యల వలయంలో రవాణాశాఖ కార్యాలయం

**-డిటిఓ నుంచి కిందిస్థాయి వరకు ఇన్‌ఛార్జిలే**

**-కానిస్టేబుళ్లు, హోంగార్డుల హుకుంతో జనం బేజారు**



డ్రైవింగ్ టెస్టులను పరిశీలిస్తున్న కానిస్టేబుల్, హోంగార్డు

**సిద్ధిపేట, మే 24, ప్రభాతవార్త ప్రతినిధి:**

రవాణాశాఖమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలోనే ఆశాఖపరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. పూర్తిస్థాయి సిబ్బంది, అధికారులు లేకపోవడం, కనీస వసతులు కల్పించకపోవడంతో అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. జిల్లా రవాణాశాఖ, మోటారు వెహికల్ ఇనస్పెక్టర్ కార్యాలయాలు సమస్యలకు నిలయంగా మారాయి. రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్‌గౌడ్ సిద్ధిపేట జిల్లాలోని హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. జిల్లా కేంద్రంలోని డిటిఓ కార్యాలయం పరిధిలో గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాలల్లో ఎంవిఐ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. రవాణాశాఖమంత్రి నియోజకవర్గకేంద్రమైన హుస్నాబాద్, చేర్యాల ఎంవిఐ కార్యాలయాలల్లో మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇంచార్జిడిటిఓగా విధులునిర్వహించిన హుస్నాబాద్ ఎంవిఐ ఇటీవల పదవీవిరమణపొందారు. ఆయన స్థానంలో గజ్వేల్ ఎంవిఐగా విధులు నిర్వహిస్తున్న క్రిస్టొఫర్ జిల్లా రవాణాశాఖ ఇంచార్జి బాధ్యతలు చేపట్టారు. ఇదిలా ఉంటే, ఇంచార్జి డిటిఓ ఒక్కడే గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల కార్యాలయాల పనులను చూస్తున్నారు. ప్రతినిత్యం జిల్లాకేంద్రంలో డిటిఓ కార్యాలయంతో పాటు హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాలకు ఆయాప్రాంతాలనుంచి లెర్నింగ్ లైసెన్స్, వాహనాలఫిట్‌నెస్, ఆర్‌సిబుక్స్,పర్మిట్లు, రిజిస్ట్రేషన్, కండక్టర్‌లైసెన్స్ తదితర పనుల కోసం వినియోగదారులు పెద్దసంఖ్యలో వస్తుంటారు. ఇదే అదనుగా కార్యాలయంలో పనిచేసే కింద స్థాయి సిబ్బంది వినియోగదారులకు సేవలందించాల్సి ఉండగా అందినకాడికి దండుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇటీవల ఓరైతు ట్రాక్టర్‌ట్రాలీ రిజిస్ట్రేషన్‌నిమిత్తం డిటిఓ కార్యాలయానికి రాగా ఓ కానిస్టేబుల్ డబ్బులు డిమాండ్‌చేయగా వెంటనే సదరురైతు ఎసిబి అధికారులకు ఫోన్‌లో సమాచారం అందించినట్లు తెలిసింది. దీనితో లంచం డిమాండ్‌చేసిన కానిస్టేబుల్‌ను డిటిసి కార్యాలయానికి అటాచ్‌చేయగా సదరుకానిస్టేబుల్ సెలవుపై వెళ్లినట్లు తెలుస్తుంది. ఈ విషయమై ఇంచార్జి డిటిఓ క్రిస్టోఫర్‌ను అడిగినా, ఆయన సరైన సమాధానం ఇవ్వలేదు.

సిద్ధిపేట డిటిఓ కార్యాలయంలో ముగ్గురు ఎంవిఐలతోపాటు ఒక ఎఎంవిఐ విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం ఒకే ఒక ఎంవిఐ విధులునిర్వహిస్తున్నారు. ఏమైందోతెలియదు కాని జిల్లా ఇంచార్జి డిటిఓగా క్రిస్టొఫర్ బాధ్యతలు చేపట్టగానే ఉన్న ఒక్క ఎంవిఐ సెలవుపై వెళ్లారు. దీంతో ఇంచార్జి డిటిఓ హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాల కార్యాలయాల్లో విధులు నిర్వహిస్తుండగా సిద్ధిపేటలో కానిస్టేబుళ్లు, హోంగార్డులే ఎంవిఐ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనాల ఫిటెనెస్‌ల మీద ఏమాత్రం అవగాహన లేని కానిస్టేబుల్, హోంగార్డు అందినకాడికి దండుకొని మొక్కుబడిగా తనిఖీలు చేస్తున్నట్లు ఆరోపణలు వినబడుతున్నాయి. పాఠశాలల ప్రారంభం సందర్భంగా స్కూల్ బస్సుల ఫిటెనెస్‌లు సైతం కానిస్టేబుల్, హోంగార్డు చేస్తుండడంతో ఏదైనా ప్రమాదంజరిగితే కారకులెవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. కార్యాలయంలోపనిచేసే సిబ్బంది పనుల కోసం వచ్చే వారినుంచి డబ్బుల వసూళ్ళకోసం ఇద్దరు ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**తూతూమంత్రంగా డ్రైవింగ్ టెస్టులు..?**

జిల్లాలో హుస్నాబాద్, గజ్వేల్, చేర్యాలలో డ్రైవింగ్‌లైసెన్స్ టెస్టులునిర్వహించే ట్రాక్‌లు లేకపోవడంతో కార్యాలయసిబ్బందికి వరంలా మారింది. ఆయా కార్యాలయాలో ట్రాక్‌లు లేకపోవడంతో డ్రైవింగ్‌లైసెన్స్ కోసం వచ్చేవారికి తూతూమంత్రంగా టెస్టులు నిర్వహించి లైసెన్స్ జారీ చేస్తున్నారు. రవాణాశాఖమంత్రి ప్రాతినిధ్యంవహిస్తున్న జిల్లాలో రవాణాశాఖ కార్యాలయాల్లోని అధికారుల, సిబ్బందికొరత అవినీతిపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని వినియోగదారులు కోరుతున్నారు.

## కరువు ప్రాంతాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి

**సిపిఐ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు సి.హెచ్ దశరథ్**



రైతు సమావేశంలో రైతుసంఘం అధ్యక్షుడు దశరథ్

**కొండాపూర్, మే 24, ప్రభాతవార్త:**

కరువు పీడిత మండలాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలి. మృతిచెందిన రైతులకు 10లక్షల ప్రమాద బీమా సహాయాన్ని కాంగ్రెస్‌ప్రభుత్వం అందించాలని అకాలంగా మరణించిన రైతులకు కాంగ్రెస్‌ప్రభుత్వం పదిలక్షల ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించాలని, అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి 20 వేల నష్టపరిహారాన్ని ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి శనివారం మండల కేంద్రమైన కొండాపూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రైతు సంఘం రాష్ట్ర నాయకుడు సి.హెచ్ దశరథ్ మాట్లాడుతూ కరువు పీడిత మండలాల్లో వెంటనే సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. రైతుబీమా పథకాన్ని సవరించి 59 ఏళ్లు దాటిన వారికి కూడా బీమా వర్తింపజేయాలని గ్రామీణ ఉపాధి హామీ పథకం సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, రైతులు శ్రీరాములు, సిహెచ్ బాలరాజు, వీరమ్మ, చుక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కారు ఢీకొని వ్యక్తి మృతి

**కొండపాక, మే 24, ప్రభాతవార్త:**

అజాగ్రత్తగా అతివేగంగావచ్చి కారుతో ఢీకొట్టి వ్యక్తి మరణానికి కారమైన కారు డ్రైవర్‌పై శనివారం కేసు నమోదు చేసినట్లు కుకునూరుపల్లి ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. వివరాలు కుకునూరుపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొండకండ్ల గ్రామానికి చెందిన తలారి కర్ణాకర్(26) రోజుమాదిరిగానే ఈరోజు కూడా కుకునూరుపల్లిలో కూలీపని కోసం గ్రామంలో నుండి వచ్చి రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ వైపునుండి సిద్దిపేట వైపుకు వెళ్తున్న కారు అతివేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ కర్ణాకర్‌ను ఢీకొట్టినట్లు తెలిపారు. వెంటనే 108 వాహనంలో స్థానికులు అతన్ని చికిత్సకోసం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా వైద్యులు కర్ణాకర్ తలకు తీవ్రగాయాలు తగలడంతో అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఈఘటనకు కారణమైన కారు డ్రైవర్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మృతునిభార్య కవిత ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. మృతునికి హన్సిక 2సంవత్సరాలు, అనన్య 7నెలల కుమార్తెలున్నారు.

## గోసంరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**-పోలీసులకు వినతిపత్రం అందిస్తున్న భజరంగ్ దళ్ నాయకులు**

**చిన్నశంకరంపేట, మే 24, ప్రభాతవార్త:**

గోరక్షణచట్టాన్ని అమలుచేయాలని భజరంగ్‌దళ్ నాయకులు శనివారం తహసీల్దార్ మన్నన్‌కు, పోలీసులకు వినతిపత్రం అందించారు. రాష్ట్రంలో గోవుల అక్రమరవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో భజరంగ్‌దళ్ నాయకులు నీలాశ్యామ్, రవీందర్, మహేందర్, శంకర్ బిజెపి మండలాధ్యక్షుడు పోగుల రాజు, స్వామి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కడ్పల్‌లో బండ్ల ఊరేగింపు

**సిర్గాపూర్, మే 24, ప్రభాతవార్త:**

మండలపరిధిలోని కడ్పల్‌లో కాశీనాథుడి ఆలయ వార్షికోత్స వ ఉత్స వాలు నేత్రపర్వంగా నిర్వహించారు. వార్షికోత్స వాన్ని పురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం గ్రామంలో అందంగా అలంకరించిన ఎడ్లబండ్లను గ్రామంలోని పురవీధుల్లో ఊరేగించారు. పూజా కార్యక్రమంలో భాగంగా ఆలయంలో శివలింగానికి అభిషేకాలు, ప్రత్యేకపూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయానికి గ్రామస్థులతోపాటు పరిసరగ్రామాల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో చేరుకుని స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## సైన్యానికి సలాం: ఉపాధ్యాయుల ర్యాలీ



చిన్నశంకరంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

**చిన్నశంకరంపేట, మే 24, ప్రభాతవార్త:**

దేశ ప్రజల రక్షణ కోసం సరిహద్దుల్లో పాకిస్తాన్తో యుద్ధం చేస్తున్న దేశ సైనికుల విరోచిత పోరాటానికి సలాం చేస్తున్నట్లు ఉపాధ్యాయులు అన్నారు. ఆదర్శ పాఠశాలలో శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు విరామ సమయంలో జాతీయ జెండాను పట్టుకొని శనివారం పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఉగ్రవాదుల చేతిలో మృతిచెందిన వారికి సంతాపం తెలిపారు. పాకిస్తాన్ జరిపిన కాల్పులు మన జవాన్లు అమరులయ్యారని, వారి సేవలు మరువలేనివి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పుష్పవేని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

**-సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను**




అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రూరల్ సిఐ శ్రీను

**సిద్దిపేట రూరల్, మే 24, ప్రభాతవార్త:**

ప్రతి ఒక్కరూ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని బాలికల, మహిళల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలను అమలు చేస్తుందని సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను అన్నారు. మండల పరిధిలోని ఇర్కోడ్ తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా శనివారం మహిళల రక్షణ, చట్టాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీటీమ్స్,యాంటీ హ్యూమెన్ ట్రాఫికంగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నూతన చట్టాలు జూలై 1 2024 నుంచి అమలుచేయడం జరుగుతుందన్నారు. నూతన చట్టాలలో నేరం చేసిన వారికి కఠినమైన శిక్షలు అమలు చేయడం జరుగుతుందన్నారు.బాధితులకు అండగా చట్టాలు నిలుస్తాయన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ హెల్ప్‌లైన్ నంబరు 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు.గంజాయి, డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేసి పోలీసుల సహాయం పొందాలన్నారు. మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లే సమయంలో అవహేలనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, 112, 1098 లేదీ షీటీమ్స్ వాట్సాప్ నంబరు 8712667343, మహిళా పోలీసు స్టేషన్ నంబరు 8712667435 సమాచారం అందించాలన్నారు. అవగాహనసదస్సులో ఎఎస్ఐ పరమేశ్వరీ, షీటీమ్‌బృందం కిషన్,మమత, లక్ష్మీనారాయణ, ప్రవీణ్, భరోసాసెంటర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**-ఎస్ఐ రాజు**



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఎస్ఐ రాజు

**కొమురవెల్లి, మే 24, ప్రభాతవార్త:**

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాజు సూచించారు. కొమురవెల్లి కేజీబీవీ స్కూల్ టీచర్స్ సమావేశంలో మహిళల రక్షణ, చట్టాలు, ర్యాగింగ్, ఇవిటీజింగ్,ఫోక్సో,షీటీమ్స్,గుడ్ టచ్ బ్యాడ్ టచ్. యాంటీ హ్యూమెన్ ట్రాఫికంగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాట్సాప్ లో వచ్చే ఎలాంటి లింక్స్ ఓపెన్ చేయొద్దన్నారు. సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. మహిళలను ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లే సమయంలో అవహేళనగా మాట్లాడిన, ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100, 112, 1098 లేదీ షీటీమ్స్ వాట్సాప్ నంబరు 8712667343, మహిళా పోలీసు స్టేషన్ నంబరు 8712667435 సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో రమేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జీలుగ విత్తనాల పంపిణీ

**కొమురవెల్లి, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు(జీలుగ) 50 శాతం సబ్సీడితో అగ్రోస్ కొమురవెల్లి సెంటర్‌లో శనివారం పంపిణీ చేసినట్లు వ్యవసాయ అధికారి వెంకట్రావమ్మ తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విత్తనాలు అవసరం ఉన్న రైతులు తహశీల్దార్ కార్యాలయం వద్దకు పట్టాదార్ పాస్‌బుక్,ఆధార్ జిరాక్స్ తీసుకొని ఎఈవో వద్ద పరిమిట్ తీసుకొని ఆగ్రోస్ సెంటర్‌లో సబ్సీడిపై విత్తనాలు పొందాలన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, విస్తరణ అధికారి రవళి, దేవాలయ డైరెక్టర్ మోహన్‌రెడ్డి, లింగంపల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎల్లయ్య, కనకరాజ్, రమేష్, రాజు, శ్రీకాంత్, వంశీకృష్ణ, చింతల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**చిన్నశంకరంపేట, మే 24, ప్రభాతవార్త:**

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనున్నట్లు ట్రాన్స్కో ఏఈ దినకర్ బాబు శనివారం పత్రిక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రమైన సూరారం, ధర్పల్లి, గవలపల్లి 33/11 కె.వి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం రెండుగంటలవరకు విద్యుత్‌సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు. ధర్పల్లి సబ్‌స్టేషన్ పరిధిలోని సూరారం,భాగీర్తిపల్లి,అంబాజీపేట,కొర్విపల్లి,కొర్విపల్లితండా, గవ్వలపల్లి,గవ్వలపల్లితండా తదితరప్రాంతాలకు విద్యుత్‌సరఫరా నిలిపివేయడం జరగుతుందని,విద్యుత్‌తీగల కింద ఉన్న చెట్లకొమ్మలు తొలగించాల్సి ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, రైతులు వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# సిఎంకు పదవిపై ఉన్న ధ్యాస ప్రజా సంక్షేమంపై లేదు

**మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర**



విలేకరులతో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**చిన్నకోడూరు, మే 24,ప్రభాతవార్త:**

సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన గాలికి వదిలేసి పబ్బం గడుపుతు పదవి కాపాడుకోవడానికి మోడీతో చెలిమి చేయడానికి ప్రయత్నిస్తున్నారని మండల సర్పంచ్‌ల ఫోరం మాజీ అధ్యక్షులు కాముని ఉమేష్‌చంద్ర అన్నారు. మండల కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ నాయకులు మేడికాయల వెంకటేశం, జంగిటి శ్రీనివాస్‌లతోకలిసి విలేకరులతో మాట్లాడారు. 18నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఒరగబెట్టిందేమి లేదని కేవలం బిఆర్ఎస్ మాజీ మంత్రులను, ఎమ్మెల్యేలను విమర్శించడమే కాంగ్రెస్ నాయకులు పనిగా పెట్టుకున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని తుంగలోతొక్కి పదవి కాపాడుకోవడానికి రేవంత్‌రెడ్డి గురువైనా చంద్రబాబు నాయుడు గోదావరి జలాలను అడ్డదారిన తరలించుకపోతున్న పట్టించుకోవడంల లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి పదవి పై ఉన్న జాస్య ప్రజాసంక్షేమంపై లేదన్నారు. ఆరు గ్యారెంటీలహామీలతో అధికారంలోకివచ్చిన కాంగ్రెస్ సర్కారు ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. మాజీ సిఎం కెసిఆర్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావుల ప్రత్యేక కృషితో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించడంతోనే తెలంగాణప్రాంతం సస్యశ్యామలంగా మారిందన్నారు. రాబేయేకాలంలో బిఆర్ఎస్ పార్టీయే అధికారంలోకి వచ్చితీరుతుందని, బిఆర్ఎస్ అధికారంలో ఉంటేనే రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతుందన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు పూసల మహేష్, శ్రీకాంత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## నాచగిరిలో భక్తుల సందడి



ప్రత్యేక అలంకరణలో శ్రీలక్ష్మీనృసింహ్మాస్వామి

**వర్గల్, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి క్షేత్రం శనివారం సందడిగా మారింది. వేసవి సెలవులు కావడంతో జంట నగరాలతో పాటు వివిధ ప్రాంతాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేసి కోనేరులో పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ సిబ్బంది తగిన ఏర్పాట్లు చేశారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేద్దాం

**-ముగింపు శిక్షణ తరగతుల్లో ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్**



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్

**మనూర్, మే 24, ప్రభాతవార్త:**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని మండల విద్యాధికారి రాజశేఖర్ శెట్కార్ అన్నారు. మండల కేంద్రమైన మనూర్‌లో ఈ నెల 20న ప్రారంభమైన ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. శిక్షణ తరగతులకు సమయ సారిణిని అనుసరించి క్రామం తప్పకుండా హాజరై బెస్ట్ పార్టిసిపేంట్స్ ఉపాధ్యాయును ఎంఈఓ శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రాజశేఖర్ శెట్కార్ మాట్లాడుతూ సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూడాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. కార్యక్రమంలో కాంపెక్స్ ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రాజు, ఎమ్మార్పీలు మహేష్‌కుమార్, రవికుమార్, పండరి, రాములు,బాబర్, హుస్సేన్, విజయ్‌కుమార్, ప్రుల్ల వీణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిపిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**చేర్యాల, మే 24, ప్రభాతవార్త:**

టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రేస్‌పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి క్యాంపు కార్యాలయంలో కాంగ్రేస్‌పార్టీ నాయకులు టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ జన్మదిన వేడుకలతోపాటు జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ వారికి శ్రీకొమురవెల్లి మల్లికార్జునస్వామి వారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో పూర్మ ఆగంరెడ్డి,కొమ్మురవి, దాసరి శ్రీకాంత్, మంజె మల్లేశం, మంచాల చిరంజీవులు, ఆడెపు చంద్రయ్య, సన్నీ, మల్లిగారి నర్సింహులు,కాటం శ్రీనివాస్,బండి శ్రీనివాస్,తాటికొండ సదానందం,నాజర్ తదితరులు ఉన్నారు.

## అనాథ పిల్లలకు అండగా నిలిచిన పిఆర్టియు...

**పాపన్నపేట, మే 24, ప్రభాతవార్త:**

పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన అనాథ పిల్లలకు పిఆర్‌టియు అండగా నిలిచింది. వివరాలు ఇలా ఉన్నాయి పాపన్నపేట మండల పరిధిలోని కుర్తివాడ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు లేని ముగ్గురు పిల్లలకు పాపన్నపేట మండల పిఆర్టియు శాఖ ఆధ్వర్యంలో 26 వేల రూపాయల ఆర్థిక సాయం శనివారం అందించారు.

కుర్తివాడ గ్రామానికి చెందిన లావణ్య 9వ తరగతి అనురాధ ఏడో తరగతి విద్యార్థులు టేక్మాల్ కేజీబీవీ పాఠశాలలో చదువుతున్నారు, నవీన్ అనే బాలుడు నాల్గుగ తరగతి కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు. వీరి ముగ్గురికి తల్లిదండ్రులు లేని విషయం తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన సిఆర్పి దేవయ్య పిఆర్టియు నాయకులకు చెప్పడంతో వారు ఈ విషయాన్ని మండల పరిధిలోని ఉపాధ్యాయుల దృష్టికి తీసుకెళ్లగా సుమారు 26 వేల వరకు చందాల రూపంలో వసూలుచేసి శనివారం అనాథ పిల్లలకి అందజేశారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాజు, సురేష్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అంజనా చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి ,రాష్ట్ర కార్యదర్శి జనార్ధన్ ,జిల్లా కార్యదర్శి స్వామి, మండల అసోసియేట్ అధ్యక్షులు సంతోష్ కుమార్, మండల కార్యదర్శి నాగేశ్వర్, జిల్లా బాధ్యులు సాయిలు, మధుసూదన్ మరియు సిఆర్పి దేవయ్య పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ

**కొండపాక, మే 24, ప్రభాతవార్త:**

రైతులు వ్యవసాయ పొలంలో పంట వేసే ముందు పచ్చిరొట్ట విత్తనాలను వేయాలని కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ విరుపాక శ్రీనివాస్‌రెడ్డి రైతులకు సూచించారు. శనివారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని అగ్రోస్ రైతు సేవ కేంద్రంలో రైతులకు పచ్చిరొట్ట వితనాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం 50 శాతం సబ్సీడిపైన జనుము విత్తనాలు అందించడం జరుగుతుందన్నారు. మండలానికి 20 క్వింటాళ్ల జనుము విత్తనాలు వచ్చియన్నారు. రైతులు వ్యవసాయధికారి వద్ద పేర్లను నమోదు చేసుకొని అగ్రోస్ కేంద్రంలో విత్తనాలు తీసుకోవాలని సూచించారు. 40 కిలోల జనుము బస్తాకు రూ॥ 2510 చెల్లించాలన్నారు.

అయన వెంట వైస్ చైర్మన్ బట్ట పర్శరాములు, డైరెక్టర్‌లు, ఎఐ గోవిందరాజు, ఎఈఓలు రమ్యశ్రీ, శ్రీహరి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యాబోధనలో నూతన పద్ధతులు అవలంబించాలి

**-జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి**



ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతున్న డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి

**ములుగు, మే 24, ప్రభాతవార్త:**

విద్యార్థులకు విద్యబోధించే విధానంలో నూతన పద్ధతులు అవలంబించాలని, దాని కొరకు పటిష్టమైన ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి సూచించారు. మండలకేంద్రమైన ములుగు జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో గత ఐదురోజులుగా ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులను నిర్వహించగా చివరి రోజు శనివారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి మండల విద్యాధికారి ఉదయభాస్కర్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జూన్ నెలలో ప్రారంభం కానున్న పాఠశాలలకు ఉపాధ్యాయులు పటిష్టమైన ప్రణాళికలతో, నూతన విద్యాబోధన పద్దతులతో విద్యార్థులకు విద్య అందించాలన్నారు. మండల రిసోర్స్ ఉపాధ్యాయులు నిర్దేశించిన లక్ష్యాలు అన్ని ఉపాధ్యాయులకు వివరించారు. ఆర్‌పిలు ప్రీతి, కల్పన, లలిత, ఆగంరెడ్డి, రాజనర్సింలు, రమేష్, సీతారాం, శ్రీనివాస్‌చారి పాల్గొనగా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ క్రాంతి శిక్షణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## ఛత్తీస్‌ఘడ్ ఎన్‌కౌంటర్ పట్ల సిపిఎం ఖండన

**-సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**




సమావేశంలో మాట్లాడుతున్న జయరాజు

**సంగారెడ్డి మున్సిపాలిటీ, మే 24, ప్రభాతవార్త:**

ఛత్తీస్‌గఢ్‌లోని మావోయిస్టులపై జరిగిన ఎన్‌కౌంటర్‌ను సీపీఎం తీవ్రంగా ఖండిస్తుందని, కేంద్రం, ఆ రాష్ట్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరపకపోవడం, అమానుష హత్యలు చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. శనివారం సీపీఎం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ ఛత్తీసగఢ్‌లో మావోయిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు సహా 27 మంది మావోయిస్టుల ఎన్‌కౌంటర్ చేయడం అమానవీయ ఘటనగా పేర్కొన్నారు. మావోయిస్టులు చర్చల కోసం పలుమార్లు విజ్ఞప్తి చేసినా కేంద్రం, ఛత్తీసగఢ్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆయన విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మానిక్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ, నాయకులు అశోక్, రాజయ్య, బాలరాజు, అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఉన్నతికి బోధన కొనసాగాలి



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం

**హవెళిఘనపూర్,మే 24, ప్రభాతవార్త:**

విద్యార్థుల ఉన్నతికి బోధన కొనసాగాలని హవెళిఘనపూర్ విద్యాధికారి నాచారం మధుమోహన్ అన్నారు. మండలంలోని కూచన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఈ నెల 20 నుడి 24వ తేది వరకు ఐదు రోజులపాటు శిక్షణను నిర్వహించినట్లు మండల విద్యాధికారి మధుమోహన్ తెలిపారు. శనివారం శిక్షణ ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ మండల విద్యాధికారి నాచారం మధుమోహన్ వ్యవహరించగా, 8మంది రిసోర్స్‌పర్సన్లు వివిధ అంశాలపై ఉపాధ్యాయులకు ఐదురోజులపాటు శిక్షణను అందించారు. ఉపాధ్యాయులందరూకూడా శిక్షణలో నేర్చుకున్న వివిధ అంశాలను తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లిన అనంతరం ఆచరించాలని విద్యార్థులలో అభ్యాసఫలితాలు పెంపొందించాలని తెలిపారు. సమాజాన్ని పాఠశాలలో భాగస్వామ్యం పెంచాలని, తల్లిదండ్రులకు నమ్మకం కలిగించేలా మంచి విద్యా బోధన జరిగినప్పుడు వారి పిల్లలను మన పాఠశాలకు పంపడానికి ఇష్టపడతారని అని విద్యాధికారి మధుమోహన్ ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించి శిక్షణను ముగించారు. ఈ కార్యక్రమంలో మండలములోని ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు, అన్ని పాఠశాల ఉపాధ్యాయులు మరియు డీఆర్పి నరేందరరెడ్డి, ఎమ్ఐఎస్ సందీప్, సీసీవో గిరి పాల్గొన్నారు

## పిసిసి రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన అజ్గర్

**గజ్వేల్ టౌన్, మే 24, ప్రభాతవార్త:**

పిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్‌ను సిద్దిపేట జిల్లా కిసాన్‌సెల్ కార్యదర్శి మహ్మద్ అజ్గర్ శనివారం హైద్రాబాద్‌లోని వారినివాసంలో మర్యాదపూర్వకంగాకలిశారు. మహేష్‌కుమార్‌గౌడ్‌ను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛంఅందజేసి జన్మదినశుభాకాంక్షలు తెలిపారు.

## లయన్స్‌క్లబ్ ప్రపంచంలోనే అతిపెద్ద సేవాసంస్థ

**-ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి**

**గజ్వేల్ టౌన్, మే 24, ప్రభాతవార్త:**

అంతర్జాతీయ స్థాయిలో సామాజిక సేవలు అందిస్తున్న లయన్స్ క్లబ్ పేద విద్యార్థులు, ప్రజల అవసరాలు తీర్చడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నట్లు ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవరెడ్డి పేర్కొన్నారు. గజ్వేల్ లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ చైర్మన్ ఉప్పల మెట్టయ్యగుప్త, లయన్స్ క్లబ్ ఆఫ్ విజ్ఞం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రపంచంలోనే అతిపెద్ద సేవా సంస్థగా కీర్తి గడించిన లయన్స్ క్లబ్ కొన్ని దేశాలతో భాగస్వామ్యం కలిగి ఉండడం విశేషమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ లయన్స్ క్లబ్ గవర్నర్ మామిడాల శ్రీనివాస్, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజమౌళిగుప్త, పూర్వ అధ్యక్షులు దుర్గాప్రసాద్, గోలి సంతోష్‌గుప్త, సంజయ్‌గుప్త, లయన్ బాలచంద్రం, నేతి శ్రీనివాస్‌గుప్త, పరమేశ్వరచారి, మల్లేశంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పెరుగుదలకు కృషి చేయాలి

**-మండల విద్యాధికారి దశరథ్**



వృత్యంతర శిక్షణలో ఉపాధ్యాయులు

**కొండాపూర్, మే 24, ప్రభాతవార్త:**

శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకొని పాఠశాల స్థాయిలో విద్యా ప్రమాణాల పెరుగుదలకు కృషి చేయాలని మండల విద్యాధికారి దశరథ్ సూచించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీన ప్రారంభమయిన శిక్షణా తరగతుల ముగింపు కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు సంయుక్త స్కూల్లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మండలవిద్యాధికారి దశరథ్ మాట్లాడుతూ కాలానుగుణంగా మారుతున్న సిలబస్ ఆధారంగా ఉపాధ్యాయులు కూడా తమ మెళకువలను, నైపుణ్యాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌పి జి.సంతోషమ్మ, సంతోష్‌రాజు, ఎస్ఆర్‌పి బాలాజీ, రిసోర్స్ పర్సన్లు సాంబశివుడు,గణేష్ మహేష్ చేంద్ర ,సురేష్, సత్యనారాయణ రామకృష్ణ, మురళీకృష్ణ,ఎంఐఎస్ కోఆర్డినేటర్ అనంతయ్య సీఆర్పీలు రమేష్,పి.జ్యోతి,ఆనందం,కె.జ్యోతి పాల్గొన్నారు.

## బిజెపి మండల అధ్యక్షులుగా నవీన్‌కుమార్

**పుల్‌కల్, మే 24, ప్రభాతవార్త:**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని ముదిమాణిక్యం గ్రామానికి చెందిన అమ్మల నవీన్‌కుమార్‌ను నియమిస్తూ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి శనివారం నియామక ఉత్తర్వులు జారీ చేశారు. అమ్ముల నవీన్‌కుమార్‌ను పార్టీ మండల అధ్యక్షులుగా నియమించడం పట్ల మండల పార్టీ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులుగా మండల పరిధిలోని గొంగ్లూరు గ్రామానికి చెందిన రాంసాని జయరాంరెడ్డిని నియమించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ సత్తాను చాటుతామని కొత్తగా పార్టీలో బాధ్యతలు స్వీకరించిన అమ్మల నవీన్‌కుమార్, రాంసాని జయరాంరెడ్డిలు ప్రకటించారు. తమకు అప్పగించిన బాధ్యతలను క్రమ శిక్షణతో నిర్వహించి పార్టీ పురోభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామన్నారు. పార్టీలో బాధ్యతల అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డికి, సహకరించిన ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి, మాజీ ఎంపి బిబి పాటిల్‌లకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**చౌటకూరు, మే 24, ప్రభాతవార్త:**

అనారోగ్యంతో అవస్థలు పడుతున్న వారు కార్పొరేట్ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య అందుకునేందుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపణి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మండల మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు కైసర్, గ్రామ ప్రధాన కార్యదర్శి ఆగమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్, నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత

**మర్కుక్, మే 24, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని గణేష్‌పల్లి గ్రామానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు గజ్వేల్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పండరి, నాగమణి దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా డొనేషన్ సంస్థ సౌజన్యంతో నిత్యావసర సరుకులు పంపిణీచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణేష్‌పల్లి గ్రామానికి చెందిన పుట్ట దుర్గప్రసాద్ తల్లిదండ్రులను కోల్పోయి అనాధగామారి తాత దగ్గర పెరుగుతున్నాడని విషయాన్ని తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ మంజుల శ్రీరాములు తమకు తెలియజేయడంతో డొనేషన్ సంస్థ ద్వారా వారికి నిత్యావసర సరుకులు అందించడంతో పాటు దుర్గాప్రసాద్ చదువుకు అయ్యే ఖర్చులు భరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సభ్యులు బిక్షపతి, రామచంద్రారెడ్డి, అజీజ్‌పాషా, శ్రీశైలం, గణేష్‌పల్లి మాజీ ఉపసర్పంచ్ మహేష్, నాయకులు రామరాజు, కరుణాకర్, యాదగిరి పాల్గొన్నారు.

## బస్ స్టాప్ షెల్టర్ పనులను పరిశీలించిన కార్పొరేటర్

**సికింద్రాబాద్, మే 24 ప్రభాతవార్త:**

సీతాఫల్‌మండి డివిజన్ పరిధిలోని చిలకలగూడ బస్టాప్ వద్ద బస్ షెల్టర్ పనులను డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సామలహేమ పరిశీలించారు. కార్పొరేటర్ సంవత్సరం కిందట డివిజన్‌లో బస్ స్టాప్ షెల్టర్‌లు కావాలని అప్పటి జిహెచ్ఎంసి కమిషనర్‌ను కలిసి వినతి పత్రం సమర్పిం చారు. స్పందించి డివిజన్‌లో బస్ స్టాప్ షెల్టర్ పనులను ప్రారంభించారు. చిలకలగూడ గాంధీ విగ్రహం, నామాల గుండులలో బస్ స్టాప్ షెల్టర్ ఏర్పాటు చేస్తున్నట్లు కార్పొరే టర్ డాక్టర్ సామల హేమ తెలిపారు.

## వేలాడుతున్న విద్యుత్ వైర్లు.. పట్టించుకోని అధికారులు..

**హత్నూర మే 24 ప్రభాతవార్త:**

హత్నూర మండలం నస్తిపూర్ గ్రామ శివారులో వ్యవసాయ పొలంలలో విద్యుత్తు వైర్ లైన్ కిందికి వేలాడుతుందని, వెంటనే సరి చేయాలని సంబంధిత అధికారులను గ్రామానికి చెందిన రైతులు కోరుతున్నారు. వ్యవసాయ పొలంలో పనులుచేసే సమయంలో విద్యుత్‌వైర్లు ప్రమాదకరంగా ఉండటంతో భయపడి చేపలు చేయాల్సి వస్తుందని అధికారులు గమనించి సరి చేయాలని కోరుతున్నారు. హత్నూర మండలం సిరిపురం గ్రామంలోని బస్టాండ్ సమీపంలో గల ఆరో వార్డులో స్తంభాలు వేసి సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటికీ వైరు వెయ కపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయని గ్రామస్తులు తెలిపారు.

## 102 వాహనాన్ని ఢీకొన్న ఆర్టీసి బస్సు

**-6రోజుల పసికందుకు గాయాలు**

**అల్లాదుర్గం, మే 24, ప్రభాతవార్త:**

ఆసుపత్రిలో ఆరు రోజుల క్రితం అందమైన పాపకు జన్మనిచ్చి ఇంటికి 102 వాహనం (మదర్ అండ్ చైల్డ్ వాహనం)లో ఇంటికి వెళుతున్న తరుణంలో ఆర్టీసి బస్సు ఢీకొన్న సంఘటనలో 6 రోజుల పసిపాపతో పాటు బాలింత, మరో ఇద్దరు మహిళలు గాయాలకు గురైన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. బాధితులు, ప్రత్యక్ష సాక్షుల కథనం ప్రకారం... మండల పరిధిలోని కోమటికుంట తండాకు చెందిన జంకి బాయి కుమార్తె డెలివరీ కొరకు పుట్టింటికి వచ్చింది. ఆరు రోజుల క్రితం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో బిడ్డకు జన్మనివ్వగా ఆసుపత్రి బాధ్యులు శనివారం డిశ్చార్ చేసి 102 మదర్ అండ్ చైల్డ్ వాహనంలో తల్లి, బిడ్డ, ఇద్దరు సంరక్షులతో పుట్టించి వెళుతున్న క్రమంలో చిల్వర్ అండర్ పాస్ బ్రిడ్జి వద్ద 102 వాహనాన్ని సంగారెడ్డి డిపోకు చెందిన ఆర్టీసి బస్సు ఢీకొంది. ప్రమాదంలో ఆరు రోజుల పసిపాపతో పాటు బాలింత, బాలింతకు తోడుగా ఉన్న మరో ఇద్దరు గాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## అనంతపద్మనాభుని దర్శించుకున్న మచ్చేందర్



అనంతపద్మనాభస్వామిని దర్శించుకొన్న మచ్చేందర్, తదితరులు

**నారాయణఖేడ్, మే 24, ప్రభాతవార్త:**
నారాయణఖేడ్ మండలప్రాంతంలోని సంజీవన్‌రావుపేట్ గ్రామంలో నిన్న రాత్రి ఏకాదశిసందర్భంగా శ్రీలక్ష్మీ ॥ అనంతపద్మనాభస్వామిని జిఎంఆర్ ఫౌండేషన్‌చైర్మన్ గుజ్జపు మచ్చేందర్ దర్శించుకున్నారు. వారితోపాటు సీతారాంతండా మాజీసర్పంచ్ రాజునాయక్,పార్టీ వార్డ్అధ్యక్షులు శ్రీకాంత్, ఫౌండేషన్ ప్రతినిధులు హర్షవర్ధన్‌రెడ్డి, శ్రీనివాస్‌సాగర్, గ్రామపెద్దలు ఉప్పరి తుకారాం, పిట్ల నర్సింలు, సంజీవరెడ్డి, అంజయ్య, రాములు, పండరి, రమేష్, సంగయ్య, ఆనంద్, రమేష్, నవీన్, మల్లేష్, తెరుమలేష్, శేషికుమార్, జైపాల్, ఓంప్రకాష్, సుజన్‌కుమార్, నరేష్, వెంకటేష్, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో బిజెపి తిరంగా యాత్ర




అల్లాదుర్గంలో తిరంగాయాత్ర ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపినాయకులు

**అల్లాదుర్గం, మే 24, ప్రభాతవార్త:**
సింధూర్ విజయానికి మద్దతుగా మండల కేంద్రమైన అల్లాదుర్గంలో బిజెపి పార్టీ అధిష్ఠానం సూచనల మేరకు శనివారం భారతీయ జనతా పార్టీ నాయకులు తిరంగాయాత్ర ర్యాలీ నిర్వహించారు. అల్లాదుర్గంలోని బస్టాండ్ నుంచి పురవీధుల గుండా త్రివర్ణపతాకాలను చేతబూని నిర్వహించిన ర్యాలీలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు జిల్లా భాస్కర్‌రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాల రాములు, హిందూధర్మ ప్రచారకులు ముదిగొండ రవి, జిన్న గిరిధర్ రెడ్డి, కార్యదర్శి జయపాల్, బిజెవైఎం అధ్యక్షులు వడ్ల బాలరాజు, కోశాధికారి నీలి సతీష్‌కుమార్, నాయకులు జిన్నా భూమిరెడ్డి, యువకులు కృష్ణ వడ్ల రాము, శివ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మాన్‌నగర్‌లో ఫైర్ మాక్‌డ్రిల్



ఉస్మాన్‌నగర్‌లో ఫైర్ మాక్‌డ్రిల్‌ను నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ నైబర్‌హుడ్ అసోసియేషన్ (తేనా) ఆధ్వర్యంలో శనివారం పటాన్‌చెరు అగ్నిమాపకశాఖ సహకారంతో ఉస్మాన్‌నగర్‌లోని గేటెడ్ కమ్యూనిటీ(ఇండస్ క్రెస్ట్) అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్‌లో ఫైర్‌డ్రిల్ నిర్వహించారు. ఇటీవల జరిగిన పలు అగ్ని ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని తెల్లాపూర్‌లోని గేటెడ్ కమ్యూనిటీల నివాసితులకు అగ్ని ప్రమాదాల నుంచి ప్రాణాలను, ఆస్తులను కాపాడుకునే తీరుపై అవగాహన కల్పించారు. అగ్నిమాపక హైడ్రెండ్లు, ఫైర్ స్ప్రింకర్ల వ్యవస్థను ఉపయోగించే తీరుపై నివాసితులకు శిక్షణ ఇచ్చారు. వంటగదిలో గ్యాస్‌లీకేజిని ఎలా నివారించాలో మహిళలకు ప్రత్యక్షంగా సూచనలు చేశారు. పటాన్‌చెరు అగ్నిమాపక అధికారి నాగరాజు నేతృత్వంలో అగ్నిమాపకశాఖ సిబ్బంది అగ్ని ప్రమాదాల సమయంలో తమను తాము ఎలా రక్షించుకోవాలో, పొగ నుంచి ఊపిరాడకుండా ఉంటే ఎలా రక్షించుకోవాలో నేర్పించారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్, గ్యాస్ లీకేజీల నుంచి అగ్ని ప్రమాదాల నుంచి నివారించే పలు సూచనలు, జాగ్రత్తలు తెలుసుకోవాల్సిన అవసరాలపై అవగాహన కల్పించిన అగ్నిమాపక సిబ్బందికి నైబర్‌హుడ్ అసోసియేషన్ అధ్యక్షులు ఈశ్వర్‌గారి రమణ, ఉస్మాన్‌నగర్‌లోని ఇండస్ క్రెస్ట్ అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ కార్యదర్శి తిరుపతిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ గోదాములు ఏర్పాటు చేయాలి

**-తహసీల్దార్ మల్లయ్యకు రైతుల వినతి**




తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న రైతులు

**అల్లాదుర్గం, మే 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన అల్లాదుర్గంలో రైతుల కొరకు ప్రభుత్వ గోదాంను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ శనివరాం అల్లాదుర్గం అసెంబ్లీ సాధన కమిటీ అధ్యక్షులు కంచరి బ్రహ్మం రైతులతో కలిసి తహసీల్దార్ మల్లయ్యకు వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా కంచరి బ్రహ్మం మాట్లాడుతూ మెదక్‌జిల్లాలోని ఆయా మండలకేంద్రాల్లో గోదాములు ఏర్పాటు చేశారని, అయితే అల్లాదుర్గం మాత్రం గోదాముకు నోచుకోలేకపోతోందని విచారం వ్యక్తంచేశారు. అల్లాదుర్గంలో గోదాం లేక రైతులు పడుతున్న పాట్లు చెప్పనలవిగా ఉన్నాయన్నారు. కొనుగోలు కేంద్రానికి ధాన్యం తరలించిన రైతులకు జాప్యంలేకుండా డబ్బులు చెల్లించాలని డిమాండ్‌చేశారు. అధికారులు, పాలకులు స్పందించి అల్లాదుర్గంలో గోదాంను ఏర్పాటుచేసి రైతులు పడుతున్నపాట్లను పరిష్కరించాలని బ్రహ్మం డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో రైతులు హన్మ్యానాయక్, పరశు రాం తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వబడుల్లో విద్యాభివృద్ధికే ఉపాధ్యాయులకు శిక్షణ

**-జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి**

**మర్కుక్, మే 24, ప్రభాతవార్త:**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధితోపాటు బడుల బలోపేతానికై ఉపాధ్యాయులకు ఐదురోజుల శిక్షణతరగతులను నిర్వహించినట్లు సిద్దిపేటజిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మండలకేంద్రం మర్కుక్‌లో నిర్వహించిన శిక్షణశిబిరాన్ని శనివారం జిల్లా విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి అకస్మికంగా సందర్శించి మాట్లాడారు. రాష్ట్రప్రభుత్వం ఆదేశాలమేరకు జిల్లావ్యాప్తంగా అన్ని మండలకేంద్రాలలో ఐదురోజుల శిక్షణతరగతులను ఉపాధ్యాయులకు నిర్వహించామని తెలిపారు. శిక్షణశిబిరంలో నేర్చుకున్న అంశాలు పాఠశాలలో విద్యాభివృద్ధికి తోడ్పడుతాయన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటరాములు, రిసోర్స్ పర్సన్‌లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సేవ ముసుగులో రాజకీయ హైడ్రామా..

-నిజాంపేట మండల నాయకుడి రాజకీయ యాత్ర..
-గుర్తింపు వచ్చాక "సేవ" కనుమరుగు..
-పార్టీ మారాక, మళ్లీ కొత్త ఆట..
-సేవ మేకప్‌తో ప్రజల విశ్వాసం సంపాదించగలరా?



**రామాయంపేట, మే 24, ప్రభాతవార్త:**
మెదక్ శాసనసభ నియోజకవర్గంలోని నిజాంపేట మండలానికి చెందిన ఓ ప్రముఖ నాయకుడిసేవా కార్యక్రమాలు స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. వ్యాపారం, కాంట్రాక్టుల ద్వారా కోట్లాది రూపాయల సంపదనుసమకూర్చుకున్న ఈనాయకుడు, రాజకీయ రంగప్రవేశం కోసం సేవపేరుతో డ్రామాటిక్ ప్రచార వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. తన రాజకీయ ప్రాబల్యంకోసం ఆయనచేస్తున్న చిన్నచిన్న సహాయాలు, పదులసంఖ్యలో వాహనాల కాన్వాయ్‌లతో కూడిన ప్రచారయాత్రలు, సోషల్‌మీడియాలో విస్తృతమైన ప్రచారం ఇప్పుడు ప్రజల్లో సందేహాలను రేకెత్తిస్తున్నాయి. కాంట్రాక్టులు, వ్యాపారాల్లో పెద్ద ఎత్తున డబ్బు సంపాదించిన తర్వాత, ఈనాయకుడు రాజకీయంలోకి అడుగుపెట్టిన సమయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అప్పట్లో పేదలకు ఆర్థికసాయం, మృతులకుటుంబాలకు ఆర్థికసాయం,పెళ్లిళ్లకు సహకారం, ఆసుపత్రి ఖర్చులకోసం నిధులువంటి కార్యక్రమాలతో ప్రజల దృష్టిని ఆకర్షించారు. ఈ సేవా కార్యక్రమాలు ఆయనకుగుర్తింపును తెచ్చిపెట్టాయి. అనతికాలంలోనే ఆపార్టీ జిల్లాస్థాయిలో చక్రంతిప్పే నాయకుడిగా ఎదిగారు. అయితే,జిల్లాస్థాయి నాయకుడిగా ఎదిగిన తర్వాత సేవా కార్యక్రమాలు, ఆర్థిక సహాయాలు దాదాపు కనుమరుగయ్యాయని స్థానికులు చెబుతున్నారు. ఆయనదృష్టి అంతా అధికారం, పలుకుబడిపైనే ఉందని మెదక్ నియోజకవర్గంలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది.

అసెంబ్లీ ఎన్నికల ముందు రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈయన కాంగ్రెస్‌నువీడి బిఆర్ఎస్‌లో చేరారు. ఈమార్పు స్థానిక రాజకీయవర్గాల్లో ఆశ్చర్యం కలిగించింది. బిఆర్ఎస్‌లోచేరిన తర్వాత, తనప్రాధాన్యతను స్థాపించుకోవడానికి మళ్లీ సేవా ముసుగును ధరించారు. బిఆర్ఎస్ అభ్యర్థి ఓటమి తర్వాత, పార్టీలో తనస్థానాన్ని బలోపేతం చేసుకోవడానికి మరింత ఉత్సాహంగా సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. పదులసంఖ్యలో వాహనాలతో కూడిన కాన్వాయ్‌లతో ఊరూరా తిరుగుతూ, చిన్నమొత్తంలో ఆర్థిక సహాయం, పెళ్లిళ్లకు కొంత డబ్బు, ఆసుపత్రి ఖర్చుల కోసం సాయం వంటివి చేస్తున్నారు. ఇదంతా తన పొలిటికల్ మైలేజి పెంచుకోడానికేనని విమర్శలు వస్తున్నాయి.

ఈనాయకుడి రాజకీయయాత్రను గమనిస్తే, సేవా కార్యక్రమాలు ఆయన రాజకీయ వ్యూహంలో ఒక భాగంగా కనిపిస్తాయి. కాంగ్రెస్‌లో ఉన్నప్పుడు ఈ కార్యక్రమాలు ఆయనకు ప్రజల్లో గుర్తింపును తెచ్చాయి. అయితే, అధికారం,ప్రాబల్యం స్థిరపడిన తర్వాత ఈకార్యక్రమాలు ఆగిపోయాయి. బిఆర్ఎస్‌లో చేరిన తర్వాత, పార్టీలో తనస్థానం బలోపేతం చేసుకోవడానికి మళ్లీ అదేవ్యూహాన్ని అనుసరిస్తున్నారు. ఈనాయకుడు సేవాకార్యక్రమాలను ఒక రాజకీయసాధనంగా ఉపయోగిస్తున్నారేతప్ప, నిజమైన సేవాభావం లేకపోవడంవల్ల ప్రజల్లో సందేహాలు తలెత్తుతున్నాయి. సేవామేకప్‌తో ప్రజల విశ్వాసం సంపాదించగలరా? మెదక్ నియోజకవర్గంలో ఈనాయకుడు వేసుకున్న సేవామేకప్, రాజకీయలబ్ధి కోసం జరుగుతున్న డ్రామాగా స్థానికులు భావిస్తున్నారు. పదులసంఖ్యలో వాహనాల కాన్వాయ్‌లు, చిన్న చిన్న సహాయాలు, విస్తృత ప్రచారం ఈకార్యక్రమాలకు రాజకీయరంగు పులుముతున్నాయి. నిజమైన సేవాభావంతో కాకుండా, కేవలం రాజకీయప్రాబల్యం కోసం ఈకార్యక్రమాలు కొనసాగుతున్నాయని స్థానికుల ఆరోపణ. ఈనేపథ్యంలో, ఈనాయకుడు తన రాజకీయ లక్ష్యాలను సాధించగలరా, ప్రజల విశ్వాసాన్ని పొందగలరా అన్నది కాలమే నిర్ణయించాలి.

## నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు

**-హుస్నాబాద్ సిఐ కొంద్ర శ్రీనివాస్**



తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు, వ్యవసాయశాఖ అధికారులు

**హుస్నాబాద్ రూరల్, మే 24, ప్రభాతవార్త:**
ఫర్టిలైజర్ దుకాణాలలో నకిలీ విత్తనాలు విక్రయించినా, విక్రయించినట్లు తెలిసినా కఠినచర్యలు తీసుకుంటామని సిఐ కొంద్ర శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణకేంద్రంలో సిద్దిపేట పోలీస్ కమిషనర్ అనురాధరెడ్డి ఆదేశాల మేరకు పోలీస్, వ్యవసాయశాఖల అధికారులు సంయుక్తంగా దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. ఈసందర్భంగా స్టాక్ రిజిష్టర్‌లు, డెలివరీ రిజిస్టర్, బిల్ బుక్కులతోపాటు దుకాణాలలో ఉన్న విత్తనాలను పరిశీలించారు. విత్తనాల కొనుగోలు విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని విత్తనాలు తీసుకునే ప్రతి రైతు కచ్చితంగా బిల్ తీసుకోవాలన్నారు. మండలపరిధిలో ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయించినా, విక్రయించినట్లు తెలిసినా 100, 8712667100 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. తనిఖీలు చేసిన వారిలో మండల వ్యవసాయశాఖ అధికారి శ్రేయ, హుస్నాబాద్ ఎస్ఐ తోట మహేష్, ప్రొబేషనరీ ఎస్ఐ నవీన్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## గోవధను ఆడ్డుకోవాలి: భజరంగ్ దళ్ వినతి



తహసీల్దార్ నతీష్‌కు వినతిపత్రం ఇస్తున్న భజరంగ్ దళ్ కార్యకర్తలు

**పాపన్నపేట, మే 24, ప్రభాతవార్త:**
మండలంలో గోవధను ఆడ్డుకోవాలని కోరుతు శనివారం భజరంగ్‌దళ్ సభ్యులు పాపన్నపేట తహసీల్దార్ నతీష్, ఎస్సై శ్రీనివాస్‌గౌడ్‌లకు వినతి పత్రం ఇచ్చారు. ఈసందర్భంగా భజరంగ్‌దళ్ నాయకులు బోల క్రిష్ణ మాట్లాడుతూ, హిందువులు పవిత్రంగా భావించే గోమాతను వధించకుండా రక్షించాలని కోరారు. గోవధ నిషేధచట్టాన్ని పటిష్టంగా అమలు పర్చాలని డిమాండ్ చేశారు. బక్రీద్‌పండుగ సమీపిస్తున్న తరుణంలో గోవుల రవాణాపై కన్నేసి ఉంచాలని సూచించారు. ఎక్కడైనా గోవధ, అక్రమ రవాణా జరిగినా భజరంగ్ దళ్ కార్యకర్తలు అడ్డుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో గోపాల్, భువనేశ్వర్ సగర, రాజేశ్, హరిబాబు తదితరులు ఉన్నారు.

## బెండె మధును పరామర్శించిన ఎమ్మెల్సీ

**గజ్వేల్ టౌన్, మే 24, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ మండల అధ్యక్షుడు బెండె మధు అనారోగ్యానికిగురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఉమ్మడిమెదక్‌జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి వారి స్వగృహానికి వెళ్ళి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

## నకిలీ విత్తనాల అమ్మకాలపై తనిఖీలు

**-చేర్యాల సిఐ ఎల్.శ్రీను**



ఎరువుల దుకాణాలను తనిఖీలు చేస్తున్న సిఐ శ్రీను

**చేర్యాల, మే 24, ప్రభాతవార్త:**
ఎరువులదుకాణాల్లో నకిలీవిత్తనాలు అమ్మితే కఠినచర్యలు తీసుకుంటామని చేర్యాల సిఐ ఎల్.శ్రీను తెలిపారు. శనివారం పట్టణంలోని పలు ఎరువుల దుకాణాలను మండల వ్యవసాయ అధికారి భోగేశ్వర్, ఏఈవో ప్రవీణ్, రవళి, ప్రొబేషనర్ ఎస్ఐ సమతతో కలిసి సిఐ తనిఖీలు నిర్వహించారు. దుకాణాల్లోని స్టాక్‌రిజిస్టర్, డెలివరీరిజిస్టర్, బిల్‌బుక్స్, సీడ్స్‌ను పరిశీలించారు. నకిలీవిత్తనాలు, కాలంచెల్లిన విత్తనాలు, పురుగులమందులు, నకిలీ పురుగులమందులు అమ్మితే చర్యలుతప్పవని హెచ్చరించారు. రైతులుకూడా అప్రమత్తంగా ఉండి వ్యవసాయశాఖ అధికారులు సూచించిన విత్తనాలే కొనుగోలుచేయాలని సూచించారు. ఎక్కడైనా నకిలీవిత్తనాలు, పురుగులమందులు అమ్మితే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఈ తనిఖీల్లో పలువురు పోలీస్ సిబ్బంది, వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జహీరాబాద్ పర్యటనతో ప్రజలకు ఒరిగిందేమిటి

**-ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం**

**జహీరాబాద్, మే 24, ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జహీరాబాద్ పర్యటనలో ప్రజలకు ఒరిగిందేమిటని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై.నరోత్తం ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జహీరాబాద్‌కు వస్తున్నారంటే తమకు మేలు జరుగుతుందని ఆశించిన ప్రజల ఆశలపై సిఎం నీళ్లు చల్లారని విమర్శించారు. జహీరాబాద్‌కు మెడికల్ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాలనో ప్రకటిస్తే బాగుడేదని అభిప్రాయపడ్డారు. నియోజకవర్గంలో అధ్వాన్నంగా మారిన రోడ్ల అభివృద్ధికి నిధులు కూడా ప్రకటించలేదని విచారం వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో మూతపడిన చక్కెర కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించేందుకు హామి చేస్తారని చెరుకు రైతులు ఆశతో ఎదురుచూసినా రైతులకు చేదే మిగిల్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జహీరాబాద్‌పర్యటన రైతులకు, నియోజకవర్గ ప్రజలకు నిరాశే మిగిల్చిందని నరోత్తం వాపోయారు.

## నూతన తహసీల్దారును కలిసిన కాంగ్రెస్ నాయకులు



నూతన తహసీల్దారు దిలీప్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

**చేర్యాల, మే 24, ప్రభాతవార్త:**
చేర్యాల నూతన తహాశీల్దారుగా బాధ్యతలు చేపట్టిన దిలీప్ నాయక్‌ను కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం కలిశారు.ఈ సందర్భంగా తహాశీల్దారును శాలువాతో ఘనంగా సన్మానించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు,బరిగే వేణు గదరాజు సురేందర్ తదితరులు ఉన్నారు.

# రాయసముద్రం చెరువును సుందరంగా తీర్చిదిద్దుదాం

**-అధికారులతో కార్పొరేటర్ పుష్పనగేష్**



రాయసముద్రం చెరువు అభివృద్ధికి అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ పుష్పనగేష్

**రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త:**
రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని రాయసముద్రంను సుందరంగా తీర్చిదిద్దేందుకు కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు బూరుగడ్డ పుష్పనగేష్ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా కార్పొరేటర్ పుష్పనగేష్ మాట్లాడుతూ ఇటీవల రాయసముద్రం చెరువు అభివృద్ధి గురించి హైద్రాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకుపోగా మంత్రి ఆదేశాల మేరకు శనివారం జిహెచ్ఎంసి ఇరిగేషన్ డిఈ నళిని, ఏఈ పావని, హెచ్ఎండిఎ డిఈ జగన్మోహన్, ఏఈ రంజిత్‌లు సంయుక్తంగా రాయసముద్రం చెరువును పరిశీలించారన్నారు. హైద్రాబాద్‌లోని దుర్గం చెరువు, మాల్కం చెరువుల కన్నా రాయసముద్రం చెరువును సుందరంగా తీర్చిదిద్దాలని అధికారులకుసూచించినట్లు పేర్కొన్నారు. బోటింగ్, పార్క్, క్లాక్‌టవర్, సైక్లింగ్‌ట్రాక్, వాకింగ్ ట్రాక్, ఎమ్యూజ్మెంట్‌పార్క్, ఓపెన్‌జిమ్, ఫౌంటైన్, లైటింగ్‌ట్రీస్, తదతర పరికరాలతో అభివృద్ధి చేయాలని సూచించామన్నారు. కార్యక్రమంలో తిరుమల్‌గౌడ్, బొమ్మ చంద్రశేఖర్‌గుప్తా, వాసుదేవ్, చిగురు శ్రీను, మల్లరెడ్డి, యాదయ్య, విశ్వనాథంరావు, వివరామకృష్ణ, వీరస్వామి, గోపాలకృష్ణ, సహదేవ్‌గౌడ్, మోహన్‌రెడ్డి, భుజంగరెడ్డి, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై జీలుగ విత్తనాల పంపిణీ

**పుల్‌కల్, మే 24, ప్రభాతవార్త:**
ఈనెల 26వ తారీఖున మండల రైతులకు 50 శాతం సబ్సిడీపై జీలుగ విత్తనాలు పంపిణీ చేస్తామని మండల వ్యవసాయ అధికారి చైతన్య తెలిపారు. మండలానికి 280 క్వింటాళ్ల జీలుగ విత్తనాలు (ఎఆర్ఎస్‌కె-1 100 క్వింటాళ్లు, ఎర్ఎస్‌కె-2 80 క్వింటాళ్లు, పుల్‌కల్ సొసైటీ 100 క్వింటాళ్లు) సరఫరా అయినట్లు, విత్తనాలను అందుకునేందుకు రైతులు మండల కేంద్రమైన పుల్‌కల్‌లోని రైతువేదికలో పట్టా పాసుపుస్తకం, ఆధార్‌కార్డు మొబైల్‌నంబర్‌లను సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి అందచేసి పర్మిట్లు అందుకోవాలన్నారు. ఒకహెక్టారు వ్యవసాయభూమికి (2.5ఎకరాలు) 4275 రూపాయల విలువ గల ఒక బస్తాను 50శాతం సబ్సిడీపై 2137.50 రూపాయలకు రైతులకు అందచేస్తామన్నారు.

## ముగిసిన ఉపాధ్యాయుల వృత్త్యంతర శిక్షణ తరగతులు



శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఎంఈఓ మన్మథకిషోర్

**నాగల్‌గిద్ద, మే 24, ప్రభాతవార్త:**
విద్యార్థులకు సులభమైన పద్ధతులలో విద్యను బోధించేందుకు ఉపాధ్యాయలకు గత 5రోజులుగా మండలకేంద్రమైన నాగల్‌గిద్దలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్త్యంతర శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. ముగింపు కార్యక్రమానికి మండలవిద్యాధికారి మన్మథకిషోర్ హాజరై ఉపాధ్యాయులకు పలుసూచనలు చేశారు. విద్యార్థులసంఖ్య పెరిగేలా ప్రతి ఉపాధ్యాయులు తమవంతు కృషిసల్పాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుండేరావుపాటిల్, రవీంద్రరావు, రమేష్, బాపుశెట్టి, రాఘవేందర్, ఓంబసవలింగమేశ్వర్ పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు వైద్య పరీక్షలు



వైద్యశిబిరంలో కార్మికులకు వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్లు

**రామచంద్రాపురం, మే 24, ప్రభాతవార్త:**
తెల్లాపూర్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం హైద్రాబాద్‌లోని కాంటినెంటల్ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో మున్సిపల్ పారిశుద్య కార్మికులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో తెల్లాపూర్ మున్సిపల్ కమిసనర్ ఎం సంగారెడ్డి, ఆర్ఓ వెంకట రామయ్య, మేనేజర్ బి అఖిల్‌కుమార్, వార్డు అధికారులు, పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వృత్త్యంతర శిక్షణ తరగతులు ముగింపు



సిర్గాపూర్‌లో ఉపాధ్యాయ వృత్త్యంతర శిక్షణ తరగతులు

**సిర్గాపూర్, మే 24, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన సిర్గాపూర్‌లో కొనసాగుతున్న ఉపాధ్యాయుల వృత్త్యంతర శిక్షణ తరగతులు శనివారంతో ముగిసాయి. ముగింపు శిక్షణ తరగతులకు మండలవిద్యాధికారి నాగారం శ్రీనివాస్ హాజరై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. విద్యాసంవత్సరం ప్రారంభం నుంచే విద్యార్థులనమోదుపై దృష్టిని సారించాలన్నారు. విద్యార్థులకు గుణాత్మక, నిర్మాణాత్మక విద్యను అందించుటకు తమ వంతు కృషి చేస్తామని ఉపాధ్యాయులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పిలు, సిఆర్‌పిలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఖేడ్ యువకులు క్రీడల్లో రాణించాలి

**-మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**నారాయణఖేడ్, మే 24, ప్రభాతవార్త:**
ఖేడ్ యువకులు క్రీడల్లోరాణించాలని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి అన్నారు.శనివారం నారాయణఖేడ్ మండలం జగన్నాథ్‌పూర్ చౌరస్తా వద్ద సంగమేశ్వర్,అమర్, శివకుమార్ నూతనంగా ఏర్పాటు చేసిన విగ్నేష్ బాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణఖేడ్ ప్రాంతంలో క్రీడలను ప్రోత్సహిస్తున్న యువకులకు ఆయన అభినందించారు. యువకుల కోసం బాక్స్ కిట్ ను ఓపెన్ చేయడం ఆనందాయకమని ఆయన అన్నారు.వారితోపాటు మాజీ జడ్పీటీసీ లక్ష్మీ ॥ ్మబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పరశురాం, మాజీ ఎంపిటిసి ముజామిల్, నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ, రమేష్, ప్రశాంత్ సాగర్, రమేష్ .చంద్రకాంత్ తదితరులు ఉన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న వ్యవసాయ అధికారి నాగమాధురి

**పాపన్నపేట, మే 24, ప్రభాతవార్త:**
ఖరీఫ్ సీజన్ కు సంబంధించి కల్తీ విత్తనాలు అమ్మితే సంబంధిత దుకాణ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి నాగమాధురి, ఎస్సై శ్రీనివాస్ గౌడ్ హెచ్చరించారు. శనివారం మండల కేంద్రమైన పాపన్నపేటలో జరిగిన ఫర్టిలైజర్ షావుల యజమానులతో నిర్వహించిన సమావేశంలో పాపన్నపేలు వ్యవసాయ అధికారి నాగమాధురి ,ఎస్సై శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు ప్రతి విత్తన పాకెట్పై ప్రభుత్వ ధ్రువీకరణ ట్యాగ్ ఉండేలా చూసుకోవాలన్నారు. ఇది నీలం, ఆకుపచ్చ రంగుల్లో ఉంటుందన్నారు.అలాగే ప్రతి పాకెట్పై విత్తన రకం,లాట్ నంబర్ ఉండేలా సరి చూసుకోవాలని చెప్పారు. విత్తనాల గడువు తేది కూడా నిర్ధారించు కోవాలని చెప్పారు.విత్తనాలు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు రశీదు ఇవ్వాలని సూచించారు.కార్యక్రమంలో దుకాణదారులు ఏఇఓలు పాల్గొన్నారు.